# పఠనము - 1
# యేసు వారి పని

## యేసు ఎవరు ?

యేసు గనుక ఆయన ఎవరో అని చెప్పుకొనిన మాట నిజమైతే,

— ఆయన అంత గొప్ప ప్రాముఖ్యమైన వ్యక్తి ఈ లోకములో జీవించలేదు. ఆయన దేవుని కుమారుడు, సృష్టికర్త మరియు ఈ జగత్ప్రపంచ అత్యంత పరిపాలకుడు, ఆయన ఈలోకమునకు సర్వ మానవాళిని విమోచించుటకు వచ్చియున్నాడు, అని తన్ను తాను రూఢిపర్చుకొనెను.

— ఒకవేళ యేసు తన్నుతాను ఎవరో అని చెప్పుకొనక పోయిన్నట్లైతే, ఆయన అంత పిచ్చివాడు లేక నమ్మకము లేని మానవుడై యుండును. అలాగైన్నట్లైతే, ఒక్క అబద్ధము కొరకు, మిలియనుల ప్రజలందరూ చరిత్రంతయు సిగ్గు పర్చబడిన్నట్లే, అయినప్పటికి చరిత్ర అంటిని మార్చినవాడు యేసు, ఆయనను నాడు ప్రపంచములో మూడవ వంతు ప్రజలు పాల్గొంటు వున్నారు. మిలియనుల జనాంగము ఆయనను వ్యక్తిగతముగా తెలియును మరియు ఆయన నడిపింపు, సలహాలద్వారా నడిపింపబడుచున్నారు. ఒక వేళ ఆయన అబద్ధికుడు, లేక పిచ్చివాడు అయిన్నట్లైతే, అంతగానే అతడు ప్రాముఖ్యతను చూపేవాడు కాని కాదు!

— అయితే యేసు ఆయన చెప్పుకొనినట్లైతే ఆయన చనిపోయి, తిరిగిలేచి ఆయన తండ్రినొద్దకు పరలోకమునకు వెళ్లిన్నట్లైతే, ఆయన ఈ నాటికిని సజీవుడై అయితే మనము ఆయనను మర్చిపోయి మన అపాయములోనికి పడిపోవుచున్నాము.

ఒకవేళ నీ జీవితములో ఎంతో అవసరమైన పదార్ధము నీవు కోల్పోతివా? ఆయన అనేక నీ వంకరములు గల వాటినన్నింటిని ఒక్కటిగాచేసి, అర్ధాన్నిచ్చువానిగా చేసియున్నాడా ?

# యేసు మన కొరకు ఏమి చేసియున్నాడు ?

ఆయన వచ్చి యున్నాడంటే :

## 1. తీర్పు నుండి మనలను విడిపించుటకు -

> ''మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును (హెబ్రీ 9:27)

వ్యక్తికి శారీరక మరణమే మహా గొప్ప అపాయము కాదు. ఆత్మీయ మరణము చాలా భయంకరము. అనగా శాశ్వతముగా ప్రేమించుచున్న దేవుని వద్ద నుండి వేరైపోవుట. మన పాపములకు మరణమే దేవుని తీర్పు. ఏదిఏమైనా, యేసు మన పాపములను మోసి, ఆయన పై ఆ తీర్పును వేసుకొనెను, ఆపై తీర్పును గూర్చి భయపడనవసరము లేదు.

## 2 దేవుని ప్రేమను మనపై చూపుటకు

> "మనము దేవుని ప్రేమించితిమనికాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారిని పంపెను; ఇందులో ప్రేమయున్నది" (1 యెహాను 4:10)

మానవుని ఊహలకు అందని అంత ఎత్తైన ప్రేమ దేవుని ప్రేమను చూపియున్నాడు. అది స్నేహత్వమే మాత్రమేకాదు మరియు గౌరవ సూచకమైనది కూడా కాదు మరియు ఇద్దరి వ్యక్తుల మధ్య నున్నత ప్రేమనున్నది కాదు. అది "అగాపే" అనగా దేవుడు తన్నుతాను సంపూర్ణముగా, తాను సృష్టించిన సృష్టి కొరకు అర్పించిన ప్రేమయే దేవుని ప్రేమ.

## 3 క్షమాపణ సాధ్యమగుటకు

> "ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది'' (ఎఫెసీ 1:7)

అపరాధము అయినది ప్రపంచమంతటాయున్నది, కొన్నిసార్లు ఆ అపరాధమేమిటో మనకు తెలియదు, అయితే ఆపరాధమును గ్రహించము. అసలు సత్యమేమిటంటే, దేవుని యొద్ద నుండి అపరాధము మనలను దూరపర్చినందున, మన అపరాధములు మనస్సాక్షిని దెబ్బతీసియున్నది. అయితే యేసు ఆపరాధమును

తనపై మోసెను ఎందుకనగా మనము దేవుని దుఃఖ పరిచితిమి. అందువలన దేవునికి మనము దూరముగా ఉండక, అపరాధము నుండి స్వతంత్రులమైతిమి.

## 4 మనలను దేవుని యొద్దకు తీసుకొనివచ్చును.

"ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు ఆ నీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములలో చంపబడెను" (1 పేతురు 3:18)

మానవుడు తన స్వంత గ్రహములో నాశనమాయెను. అతనిని తయారుచేసి వాని యొద్దనుండి అతని తిరుగుబాటు తనమును బట్టి దూరపర్చబడెను. అతని ఇంటిని మరియు అతని గృహమునకు దారిని మరిచియున్నాడు. యేసు చనిపోవుట ద్వారా, మానవులను దేవుని మార్గములోనికి మరలా తీసుకురాబడెను.

## 5. దేవుని స్వస్థపర్చు సంపూర్ణ శక్తిని పంపించుటకు

"…. ఆయనతోనే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందిరి" (1 పేతురు 2:24)

మానవునికి పాపమును అనారోగ్యమును ఇవ్వవలెనని ఆరంభములో దేవుని పథకములో లేదు. ఆలాగుననే ఆయన భవిష్యత్ పథకములో కూడా లేదు (ప్రకటన 21:4లో చూడుడు) ఈనాడు నీవు దేవుడు చాలామందికి విడిపించిన్నట్లుగా ఆయన స్వస్థత శక్తిని చూచుచున్నాడు.. సిలువపై యేసు ఆయన రక్తమును చిందించి, పాపమును అనారోగ్యము నుండి విడిపించియున్నాడు.

## 6. దురాత్మ శక్తులను జయించుట

"ఆయన ప్రధానులను అధాకారులను నిరాయుధులనుగాచేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేదికకు కనుపరచెను" (కొలస్సీ 2:15)

ఈలోక అంధకార శక్తులు మానవాళిని కుదిపివేయుచున్నది. సైతాను (దురాత్మ) ఈలోక అంధకార శక్తులకు యువరాజు, ప్రజలను గుడ్డివారినిగా చేసి దేవుని యొద్ద నుండి దూరపర్చుచున్నాడు. అయితే ఆయన సిలువపై మరణించి తిరిగి లేచుట ద్వారా ఆ అంధకార శక్తులను ఎదుర్కొని జయమును సాధించి యున్నాడు.

## 7. మనలను మరణము నుండి విడిపించుటకు

"ఆ ప్రకారమే మరణము యొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవిత కాలము. తను మరణ భయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడా రక్త మంసములలో పాలివాడాయెను.

"మరణము చాలా భయంకరమైనది దానికి అంతమున్నది". అని మేధావియైన అరిస్టాటిల్ చెప్పెను, అయితే క్రైస్తవుడైన నిజమైనవాడు యేసునందు నమ్మియున్నాడు ఎందుకనగా మరణమును ఆయన జయించియున్నాడు.

## 8. మనకు పునరుత్థాన శక్తి నిచ్చుటకు

"మరియు ఆయన మనణము యొక్క సాదృశ్యయందు ఆయనతో ఐక్యము గలవైన యెడలల, ఆయన పునురత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గల వారమై యుందును." (రోమా 6:5)

దీని అర్థము మనము చనిపోయిన తరువాత దేవుని పునరుత్థాన శక్తిని రుచిచూడవలెనని అనుకొననవసరములేదు. ఇపుడే మనము తెలుసుకొనవలెను. దేవుని శక్తి యొక్క బలముకు ఎదురుగా కొన్ని బలహీతలున్నవి. ప్రతీ దినము మనము స్వంతముగా నిలువ జాలము, పనిని చేసుకొనలేము. అయితే దేవుడు తన కుమారుని ద్వారా అనుగ్రహించిన ఆశక్తినే మనము రుచిచూడవచ్చును. (ఎపెసీ 1:18-23)

# ప్రార్థన :

సర్వశక్తుడైన దేవా, యేసు నా కొరకు చూలా చేసియున్నాడు. ఒక వేళ యేసు నిజముగా దేవుని కుమారుడైతే, ఈలోక రక్షకుడైతే, ఆయనను నేను వ్యక్తిగతముగా తెలుసు కొందును. నా కళ్ళను తెరచి, నాకు సత్యమును చూపించుము. సంగతులను యేసు నామమున అడుగుచున్నాము. ఆమెన్.